



**విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 14 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# అకాల వర్షంతో ... అంతా నష్టం



సూర్యాపేట జిల్లాలో ఒక పక్క వర్షం... మరో పక్క ఈదురు గాలులు

తడిసిన వరి ధాన్యం.. ఎగిరిపోయిన ఇంటి పై కప్పులు

నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

వడగండ్ల వానతో మోటకొండూరు మండలంలో రాలిపోయిన వడ్లు

ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు




**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** అకాల వర్షంతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లింది. ఆదివారం సాయంత్రం నుండి రాత్రి పొద్దుపొయ్యేంత వరకు వర్షంతో కూడిన ఈదురు గాలులు విచాయి. దీంతో పంట పొలాలు నెలకు ఒరగగా నూర్పిడి చేసిన వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఈదురుగాలులతో ఇంటి పై కప్పులు లేచిపోగా రహదారుల వెంట ఉన్న చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ స్తంబాలు గాలిదాటికి కుప్పకూలాయి. జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ, హూజూర్‌నగర్ నియోజకవర్గాలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. చేతికి వచ్చిన వందలాది ఎకరాల వరి పంట నెలకొరిగింది. కొంత మంది రైతులు నూర్పిడి చేసి ఆర బోసిన వరి ధాన్యం వర్షంతో తడిసి ముద్దయ్యింది. కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి రైతులు తెచ్చిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇదిలా ఉండగా ఈదురు గాలులతో ఆయా ప్రాంతాల్లో రేకుల ఇండ్లపై కప్పులు ఎగిరిపోయాయి. రహదారుల వెంట ఉన్న చెట్లు నెలకొరిక విద్యుత్ తీగలపై పడడంతో విద్యు త్ స్తంబాలు కుప్పకూలడంతో విద్యుత్ సరఫరాలను అధికారులు నిలిపివేశారు. అక్కడక్కడ ప్ర హారి గోడలు కూలిపోయాయి. సూర్యాపేట జిల్లా కేం ద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఇంట్లోని ఓ చెట్టు ఇరిగి ఇంటిపై పడడంతో పెను ప్రమాదం తప్పింది.

**ప్రజాపక్షం/మోటకొండూరు :** ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా చూసుకున్న వరి పైరు కళ్ళముందే వడగండ్ల వానతో వడ్లు అన్నీ రాలిపోతుంటే కన్నీరు పర్యంతం అవుతున్న రైతులు తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన మోటకొండూరు మండలంలోని తేర్యాల, చామాపూర్, చందపల్లి, చాడ, తదితర గ్రామాలలో వడగండ్ల వాన పడి పంటలు పూర్తిగా ధ్వంసం అయినాయి. మండలంలో బావులలో, బోరులలో నీరు అందక పెట్టిన వరిపైరులు కొంత ఎండిపోగా మిగిలిన పంటలు చెతికి వచ్చే సమయానికి వడగండ్ల వానకు రాలిపోవడంతో దిక్కు తోచని రీతిలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 40 నుండి 50 శాతం వరికోతలు కోయగా మిగిలిన పంటలు వడగండ్ల వానకు నేల రావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం మండల స్థాయి అధికారులతో నష్టపోయిన పంటలను పరిశీలించి ఎకరాకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇవే కాకుండా మామిడి తోటలలో మామిడి కాయలు గాలికి పూర్తిగా రాలిపోవడంతో మామిడి తోట రైతుల బాధలు వర్ణాతితం.

# ధాన్యం కొనమంటే దాడి చేశారు

## పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధాన్యం కొనుగోలు చేయాలంటూ మిల్లుకు వెళ్తే మిల్లు యాజమాన్యం దౌర్జన్యం చేసి దాడి చేశారని, సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు రైతులపైనే దాడి చేయడంతో శివనేని నాగరాజు తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో ఉన్నారని, దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోని న్యాయం చేయాలంటూ ఆదివారం బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్థులు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాధితుడు నాగరాజు భార్య లావణ్య, సోదరుడు సైదులు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం బాదలాపురం శివారులో సూర్యతేజ రైస్ మిల్లులో తమ బందువుల ధాన్యం విక్రయించేందుకు శనివారం శివనేని నాగరాజు, సైదులు మరికొంత మంది రైతులు మిల్లు వద్దకు వెళ్లగా ధాన్యం కొనమంటూ తెలిపారని ఎందుకు కొనరని అడిగినందుకు మిల్లు యజమానులు రంగనాద్, విజయసాయిరెడ్డి, మిల్లు గుమస్తాలు, అందులో పనిచేసే వారు మూకుమ్మడిగా ఎగబడి దాడికి పాల్పడ్డారని అన్నా. కొద్దిసేపటికి చేరుకున్న రూరల్ పోలీసులు తాము చెప్పేది వినకుండా తమను నిర్భందించే ప్రయత్నం చేయడంతో నాగరాజు గాయాలతో అస్వస్థతకు గురయ్యాడని తెలిపారు. దీంతో బంధువులు హుటాహుటిన అతన్ని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. దీంతో ఆదివారం బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకోని తమకు న్యాయంచేయాలని స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న రూరల్, వన్ టౌన్ సీఐలు ప్రసాద్, మోతీరామ్‌లు ఆందోళనకారులతో మాట్లాడి సీసీ ఫుటేజి పరిశీలించి పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.




# జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూనె వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఈ నెల 12న ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం నల్గొండ జిల్లా 7వ మహాసభ నల్గొండలోని ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ మహాసభలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా డిండి మండలం తౌక్లాపూర్ గ్రామానికి చెందిన నూనె వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే తన సేవలను గుర్తించి రెండవ సారి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా పనిచేయనున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఏఐటీయూసీ నాయకులకు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులకు ఆయన ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు.

# సంస్కృతంను ద్వితీయ భాషగా ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృతం ప్రవేశపెట్టడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నల్లగొండ జిల్లా తెలుగు ఫోరం డిమాండ్ చేసింది. గతంలో కనివిని ఎరుగని రీతిలో ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించి తప్పనిసరిగా తెలుగును ఒక సబ్జెక్టుగా బోధించాలని చట్టం చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఇంటర్మీడియట్ స్థాయిలో తెలుగు కనుమరుగయ్యేలా నిర్ణయం తీసుకోవడం విచారకరమన్నారు. ఇది తెలుగు భాష మనుగడకు తీవ్ర ప్రమాదం అని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం వల్ల పిల్లలకు ఇటు తెలుగు రాక అటు సర్కృతం రాక రెంటికి చెడ్డ రేవడిలా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రకటన ఇచ్చిన వారిలో తెలుగు ఫోరం ప్రతినిధులు పోతురాజు వెంకులు, శీలం భద్రయ్య, కొప్పుల యాదయ్య డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ కనకటి రామకృష్ణ, పొడిచేటి శంకర్,దాసోజు రవి కుమార్, ఏ చంద్రశేఖర్, మాధురి, రేణుక ఉన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/హాలియా:** హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో డాక్టర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం, మెదడు, వెన్నుముక నరాలకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య కేర్, నల్గొండ నిమ్స్ హాస్పిటల్, వైద్య బృందం రోగులను ఉచితంగా పరీక్షలు చేశారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నులక రవీందర్ రెడ్డి, పాల్వాయి వెంకటరెడ్డి, పాశం రాజేష్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, యువ చందన్, రంగారావు, దిలీప్ కుమార్, విజయేందర్, సిబ్బంది చెన్ను వీరారెడ్డి, రిక్కల ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి...

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ రైతులు పండించిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి దుగ్గి బ్రహ్మం అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని ధాన్యం రాశులను పలువురు రైతులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాలల్లోనే కొనుగోలు చేసేలా ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అకాల వర్షాలు,మబ్బులు పట్టి చిరుజల్లులకు ధాన్యం ఆరబోసుకున్న రైతులు అతలాకుతలం అవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మంగా రెడ్డి, రవీందర్‌రెడ్డి,వేణు,పచ్చిపాల గోపి,రేపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి) మండల కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండలంలో శనివారం జరిగిన మండల మహాసభలలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిలువేరు అంజయ్య, సలహాదారులుగా దుబ్బాక భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ శంకరయ్య, అధ్యక్షులుగా జనగాం శంకరయ్య, ఉపాధ్యక్షులుగా బొల్లూరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక సంజీవ, సహాయ కార్యదర్శిగా బక్క తట్ల లింగస్వామి, కోశాధికారిగా జీనుకల నర్సింహాలతో పాటు కార్యవర్గ సభ్యులుగా దుబ్బాక పెద్దులు, మల్లేష్‌లను ఎన్నుకున్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల మచ్చగిరి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమాని హరిచంద్ర, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కాలె మల్లేశం పాల్గొన్నారు.



## ఘనంగా బిపి మండల్ వర్ధంతి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: బిసి రిజర్వేషన్ పితామహుడు, బీహార్ రాష్ట్ర మాజీ సిఎం బిందేశ్వరి ప్రసాద్ వర్ధంతిని బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ జనాభాలో 80శాతంపైగా ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల వారి అభ్యున్నతే దేశ అభ్యున్నతి అని భావించి విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని దేశ వ్యాప్తంగా పర్యటించి ఆయా జాతుల జీవన విధానాన్ని సమగ్రంగా విచారణ చేసిన మహనీయుడని కొనియాడారు. కేంద్రంలో 27శాతం రిజర్వేషన్ కల్పించాలని సూచించి అమలు చేయించిన ఘనత బిపి మండల్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన స్థానిక సంస్థల్లో ఉపాధి రంగాల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి ఎల్లయ్య, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ధర్మసమాజ్ పార్టీ నాయకులు అవిరెడ్డ నాగేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రావుల సత్యం, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రాజు వెంకట్ పాల్గొన్నారు.

## బడిబాటలో అందరూ భాగస్వాములు కావాలి



ప్రజాపక్షం/కోదాడ: బడిబాటలో ప్రభుత్వం సమాజంలో అందరిని భాగస్వాములు చేయాలని టిఎస్ యూటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో టిఎస్ యూటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఆధ్యయనం, అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేడు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణమే కర్తవ్యంగా విద్యారంగ సమస్యలపై పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయులకు యూటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ జిల్లా కార్యదర్శి జ్యోతి, సీనియర్ నాయకులు తల్లాడ శ్రీనివాసరావు, చందా శ్రీనివాసరావు, సనత్‌కుమార్, మోతిలాల్, కిషోర్, హమీద్, శౌరీ, శ్రీనివాసచారి, మైసయ్య, శ్రీనివాస రావు, బచ్చయ్యబాబు, ఆంజనేయులు, సైదులు, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/మోత్కూర్ : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని వడ్డెర కాలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గొలుసుల కృష్ణ, గొలుసుల రాజులు గాయపడిన వారికి ఆదివారం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, అవిశెట్టి అవిలి మల్లు, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి సహకారంతో 1 క్వింటా 25 కిలోల బియ్యాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, పల్లపు సమ్మయ్య, కుల పెద్దలు గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య, రాంగ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్లు బందెల రవి, పాలోజు శేఖరా చారి, కృష్ణయ్య, రాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: యాసంగి ధాన్యం కొనుగోళ్ళ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని హుజూర్‌నగర్ నియోజక వర్గం వ్యాప్తంగా 25 రోజుల క్రితమే వరి కోతలు మొదలై చివరిదశకు చేరుకున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ ఒక్క గింజను కూడా కొనుగోలు చేయకుండా ఉత్సవ విగ్రహాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు బాసిల్లుతున్నాయని హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని అమరవరంలో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్స్‌తో కుమ్మక్కై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మిల్లర్స్‌కు దోచిపెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అన్నిరకాల ధాన్యాన్ని కొనుగోలు చేసి క్వింటాకు ఎంఎస్‌పి 2,320 తోపాటు బోనస్ 500 రూపాయలను కలిపి రైతులకు 2,820 రూపాయలను చెల్లించాలి కానీ మొన్నటి వరకు సన్నరకం వడ్లకు క్వింటాకు రూ.2,400 చెల్లించిన మిల్లర్లు ఇప్పుడు 2,100 నుండి 2,200 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అబ్దుల్ నభి,గుజ్జుల సుజాత అంజిరెడ్డి,పత్తిపాటి రమ్య నాగరాజు,కామిశెట్టి వెంకటేశ్వర్లు,ఉస్తేల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/కోదాడ: కోదాడకు జిల్లా కోర్టు మంజూరుకు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు సిహెచ్ లక్ష్మి నారాయణరెడ్డి కృషి చేయాలని కోదాడ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం కోదాడ బార్ అసోసియేషన్‌కు నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కోదాడలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కోర్టు నూతన భవనం త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. కోదాడ బార్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించి ఆదర్శబార్ అసోసియేషన్‌గా నిలిపేందుకు అధ్యక్ష నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు.

## యేసుక్రీస్తు జయప్రవేశం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: యేసుక్రీస్తు ప్రభువు సమాధన రాజుగా ఆనాడు యెరుషలేములో జయప్రవేశం చేశారని,ఈపండుగలో పాలు పొందిన వారందరికీ ఈ నాడు ఇది సమాధానం కలిగించేదని సాగర్ గ్రూప్ చైర్మన్ రెవ.జి.జె కాంతారావు ఆదివారం సందేశమిచ్చారు. హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల సిఎస్ఐ షాలోమ్ చర్చి నందు మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్నారు. సంఘం కమిటీ,సంఘ విశ్వాసులందరూ జయకరంగా మట్టల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చర్చిని మట్టలతో యవ్వనస్తులందరూ అలంకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యేసుప్రభు మహిమగల దేవుడని సంఘ విశ్వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సెక్రటరీ డా.పి.డానియేలు,ట్రెజరర్ ఎన్,స్వాతి,గ్రూప్ చైర్మన్ వరకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: హుజూర్‌నగర్ నియోజకవవర్గంలోని గరిడేపల్లి మండలం పోనుగోడు మాజీ ఎంపిటిసి మేళ్ళచెరువు వెంకటరమణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తరువాత అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వంటెద్దు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, అధికార ప్రతినిధి రాంసైదులు, మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్, నాయకులు అనంతుల కరుణాకర్ గౌడ్, తరుణ్ గౌడ్, గుగులోతు కృష్ణ నాయక్‌లు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు అప్పగింత



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 10 మంది బాధితులకు కొత్తగా వచ్చిన సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లను ఎక్కడ ఉన్నాయో గుర్తించి, వారి వద్ద నుండి రికవరి చేసి ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తిరిగి వారికి అప్పగించారు. తమ సెల్ ఫోన్లను తిరిగి అప్పగించడంతో బాధితులు ఎస్ఐ రామ్మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.




## ఘనంగా మట్టల పండుగ

**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని కాశీంపేట బేతెస్థ చర్చిలో బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సిబాల ఆధ్వర్యంలో ఆదివారం మట్టల పండుగ( ప్రానికొమ్మల ఆదివారం పండుగ)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టియన్ కదిలే విందు, ఈస్టర్ ముందు వచ్చే ఆదివారమని చెప్పారు. విందు జెరూసలేంలోని క్రీస్తు విజయవంతమైన ప్రవేశానికి జ్ఞాపకం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి అజయ్, యడవెల్లి ఏసుపాదం, మామిడి యాకోబు, ఉపేందర్, వెంకన్న, పల్లపు సురేష్ పాల్గొన్నారు.

## తేరా గోవర్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** తేరా గోవర్ధన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పిఏపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు తేరా గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంతో సహపంక్తి భోజనం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండలంలోని సోమవారం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓ లబ్ధిదారుడి నివాసంలో సన్నబియ్యం సహపంక్తి భోజనం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, చిల్లపల్లి పిఏసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్‌ల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ పాలన సాగుతుందన్నారు. పేదవాడి కడుపు నింపేందుకు రేషన్ బియ్యం సన్నరకం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరు ఒకేరకం భోజనం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం తీసుకవచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహిముద్దీన్, అజయ్, ముత్తమ్మ, జీవన్ రెడ్డి, శ్రీను, కళ్యాణ్, సోమయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్లీనరిని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సికింద్రాబాద్‌లో ఈనెల 21న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్లీనరికి ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ కోఆర్డినేటర్ అనంతుల మధు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాష్ట్ర ప్లీనరికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల అంశంను తమ పోరాట ఫలితంగా చేర్చిందన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చీమ శ్రీనివాస్, ఫోరం జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్, పంతం యాకయ్య, బాషిపంగు సునీల్, సునీల్, బారీఖాన్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సర్ణోత్సవ సమ్మేళనం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం 1971 74 సంవత్సరంలో బికం విద్యను అభ్యసించిన, 1973/75 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపిసి అభ్యసించిన పూర్వ విద్యార్థులు 54,50 ఏళ్ళ తరువాత కలుసుకొని సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆ నాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. నాటి గురువు విశ్వనాథం సార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ వి వెంకటేశులు, పదవి విరమణ పొందిన అధ్యాపకులు, నాటి పూర్వ విద్యార్థులు ఎన్ బాల్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, వర్దెల్లి మురళి, శంకర్, శ్యాంసుందర్, అశోక్, వెంకట రంగయ్య, కృపాకర్, రాజేంద్రప్రసాద్, నరేందర్ రెడ్డి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీసి శంకర్ నాయక్ ఘనంగా సన్మానం




**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన శంకర్ నాయక్ ను తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పగడాల సైదులు యాదవ్ మిర్యాలగూడలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో ఆదివారం ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పగడాల సైదులు యాదవ్ మాట్లాడుతూ శంకర్ నాయక్ ఎంపీపీగా,జెడ్పీటిసిగా ప్రజలకు సేవ చేశారన్నారు.ఆయనను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీగా సముచిత స్థానం కల్పించిందని అందుకు కాంగ్రెస్ పార్టీకి , మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి కి,ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి,ఎంపీ రఘువీర్ రెడ్డి.కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ కృష్ణ నాయక్ , నాయకులు మాజీ సర్పంచ్, ఇస్లావత్ బద్రి నాయక్,జటావత్ జవహర్లాల్, రమావత్ పరమేష్, ఇస్లావత్ సురేష్ , రమావత్ నరేష్ పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండలి



**ప్రజాపక్షం నల్లగొండ టౌన్ :** బిసి రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి మండల కమిషన్ చైర్మన్ బిపి మండల 43వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలో జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్. బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్,టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్.వి యాదవ్. బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి లు హాజరై మాట్లాడుతూ బిసి మండల్ దేశంలోని రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గా నియామకం కాబడి దేశవ్యాప్తంగా ఉన్న బిసిల జీవనస్థితిగతులను తెలుసుకొని వారి అభివృద్ధికై విద్య ఉపాధి రంగాలలో 27 రిజర్వేషన్ కల్పించడంతోపాటు మొత్తం 40 అంశాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేసి ఓబిసీల పితామహుడుగా పేరుగాంచాడని వారన్నారు. బీసీలు ఎప్పటికి బీపీ మండల్ ని మరువరని వారి సేవలను కొనియాడారు.బీపీ మండల్ ఇచ్చినటువంటి నివేదికను ప్రభుత్వాలు చాలా ఏళ్ల తొక్కిపెట్టి చివరికి వీపీ సింగ్ ప్రభుత్వం ఆగస్టు 7 1990 నా పార్లమెంట్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్టు ప్రకటించడం జరిగిందన్నా రు. జస్టిస్ రంగరాజు మిశ్రా రంగనాథ్ మిశ్రా ఆధ్వర్యంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయని 1992 సంవత్సరంలో తీర్పు చెప్పడంతో దేశవ్యాప్తంగా ఓబీసీలకు 27 రిజర్వేషన్లు ఆనాటి నుంచి అమలవుతున్నట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఎస్ సొల్లేటి ప్రభాకర్,కె పర్వతాలు,సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు యాదవ్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బలి గోపాలకృష్ణ యాదవ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాలో 1200 మంది ఎంపిక

**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీజేపీ రాష్ట్ర యువమోర్చ ఉపాధ్యక్షులు అంబటి తారుణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో లిటిల్ బడ్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాను బీజేపీ మాజీ ఎమ్మెల్యే రాంచందర్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాలు నిరోద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈమేళా ఎంపికైన వారికి బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పివి శ్యామ్ సుందర్ రావు 100 యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు పత్రాలు స్వయంగా అందజేశారు. ఈ ఉద్యోగ మేళాలో 63 కంపెనీలు పాల్గొనగా 1200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్, అల్లూరి శ్యామ్, వరిగల రవి, విశ్వనాథ్, బానోత్ శీను, బాలు, బిచ్చ, వెంకట్, విజయ్, శ్రీశైలం, మాజీ ఎంపిటిసి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009 సంవత్సరపు పదవ తరగతి విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని జన ప్రియ గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనంద పడ్డారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు పల్లా వెంకటరెడ్డి, దామేర మురళి, వనం చంద్రమౌళి, జయరాములు, బాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, చంద్రయ్య, ఆర్గనైజర్ రాజశేఖర్, పూర్వ విద్యార్థులు నిరంజన్, అక్బర్, బాలకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల్ కమిషన్ సిఫారసులన్నింటిని అమలు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం మండల్ కమీషన్ సిఫారసులన్నింటిని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం బీపీ.మండల్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బీపీ.మండల్ వెనుకబడిన తరగతుల కమీషన్‌కు అధ్యక్షత వహించి 1980లో నివేదికను సమర్పించారని అన్నారు. ఈ కమీషన్ సిఫారసుల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ల అమలుకు దారితీశాయి. మండల సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం బీపీ మండల్ పాటుపడ్డారని అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జ్వాలా, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, ఎస్పీ నాయుడు, దొనేటి శేఖర్,నక్క నాగరాజు, వంశీ, సైదులు, శ్రీనివాస్ అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి, భార్యకు గాయాలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం దేవరకొండ పట్టణంలోని జంగాల కాలనీ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన లింగాల అంకులయ్య(58) భార్య ఎల్లమ్మ(50) ద్విచక్ర వాహనంపై దేవరకొండ నుండి చిత్రియాల గ్రామానికి వెళుతున్నక్రమంలో దేవరకొండ పట్టణ పరిధిలోని బుడగ జంగాల కాలనీ వద్ద ట్రాక్టర్ బైక్ ఢీ కొనడంతో అంకులయ్య తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య ఎల్లమ్మ తలకు గాయం కావడంతో స్థానికులు అంబులెన్సులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/డిండి:** క్రీడలతో సమాజంలో గౌరవంతో పాటు శరీర ధృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తుందని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. ఆదివారం డిండి మండల పరిధిలోని చెరుకుపల్లి స్టేజ్ వద్ద బంజారా భగత్ సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను రమేష్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద తండా మాజీ సర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు రమేష్, మాజీ ఎంపిటిసి సర్య, పుల్‌సింగ్, బాలాజీ, చైతన్య, రెడ్యా, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ రత్నకుమార్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** కవి, రచయిత, దర్శకుడుగా సుపరిచితుడైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్‌కు క్రాంతి నికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రజలను చైతన్యపరిచేందుకు 300లకు పైగా పాటలు, కవితలు రచించి సామాజిక నేపధ్యంలో చిన్న చిన్న చిత్రాలు నిర్మిస్తూ రత్నకుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారు. పెంచికల్‌దిన్నెలోని క్రాంతి నికేతన్ సంస్థ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్, న్యాయవాది సుంకరి ప్రదీప్తి, హరబండి సావిత్రిల ఆధ్వర్యంలో సన్మానించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005/06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు విద్యార్థులు తమ యొక్క విలువైన సమయాన్ని కేటాయించి 20 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి నాడు పాఠశాలలో చేసిన అల్లరి గడిపిన మధుర స్మృతులను ఒక్కొక్క విద్యార్థులు స్టేజిపై గుర్తు చేశారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాల శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో



ఉపాధ్యాయులు సుఖ జీవన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,నరసింహారావు రామానుజాచార్యులు ,అనిల్ కుమార్, రాయపాటి వెంకటేశ్వర్లు ,శ్రీనివాస్ ,అంజమ్మ, సురేష్, ,విద్యార్థులు భాస్కర్ ,రవి ,నాగార్జున, రామలింగయ్య ,రమేష్ అంజి ,ఫకీర ,సర్మన్, శ్రను నాయక్ ,కొండల్ ,నాగరాజు ,అనూష, సుధారాణి ,శ్యామల ,రాజ్యలక్ష్మి ,కళ్యాణి ,కవిత ,నరేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి భజన మండలి చలివేంద్రం ఏర్పాటు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లిలోని శ్రీ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. గుత్తికొండ పెంటయ్య చంద్రకళ భోగ విష్ణు భానుమతి గుజ్జా సత్యనారాయణ అపర్ణదోర్నాల కరుణాకర్ కమలమ్మ, భజన మండలి శాశ్వత చందాదారుల ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ, ఉపాధ్యక్షులు భారత వెంకటేష్, కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాద్, శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు సీత సత్యనారాయణ, బోనగిరి యాదగిరి, భారత బాలయ్య, భారత గిరివాసు, గురం కృష్ణ, ఆడెపు బాలకృష్ణ, సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు, ఆడెపు శ్రీనివాస్ మరియు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి చలివేంద్రం మంచి నీరు మున్సిపాలిటీ ప్రజలు వ్యాపారస్తులు టూరిస్టర్స్ సద్వినియోగించుకావాలని కోరారు.

## 'గావ్ చలో బస్తి 'చలో కార్యక్రమం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని కూరెళ్ళ గ్రామం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఒక్క రోజు ముందుగా అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ సంఘీభావం తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సుధగాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా కార్యదర్శి గజ్జె ల్లి మధు, నాయకులు సంతోష్ పాల్గొన్నారు.



# భారతరత్నం రాంజీ

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** భారతరత్న, పేదల పాలిటి ఆశ జ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్కాంజి, అసమానతలనే చీకటిని చీల్చి అనగారిన వర్గాల జీవితాల్లో శిశిరాన్ని పారద్రోలి వసంతమనే వెలుగుల వేకువను తెచ్చేందుకు దివినుండి భువికొచ్చిన వేగుచుక్క కుల,మత, జాతి, వర్ణ బేధాలు లేని భారతవణి కోసం శ్రమించిన దార్శనీకుడు, ప్రతి వ్యక్తి పుస్తకంలో ఆయనో అక్షరం, భారతజాతికి దిక్సూచిగా నిలిచి, ఎందరో బహుజనులను అభ్యుదయంలో నడిపించిన మహారచయిత, పరిపాలనాదక్షుడు, అంతర్జాతీయ స్థాయిలో భారతకీర్తి పతకాలను రెపరెపలాడించిన దన్యజీవి, తాత్వికుడు, రాజనీతిజ్ఞుడు, న్యాయకోవిదుడు మహవిద్యావేత్త, అన్నింటికి మించి గొప్ప దేశభక్తుడు, శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ మహారాష్ట్రంలోని రత్నగిరి జిల్లాలో మందన్లాడ్ పట్టణానికి దగ్గరున్న అంబావాడే గ్రామలో మెహర్ కులానికి చెందిన రాంజీ సక్పాల్, భీమాబాయి పుణ్యదంపతులకు 14వ సంతానంగా 1891 ఏప్రిల్ 14న జన్మించాడు. కావున వీరు మరాఠీ నేపథ్యం కలవారు.సంప్రదాయ కుటుంబంలో జన్మించిన భీమ్ చిన్నప్పటి నుండే ఎన్నో వివక్షతలకు గురయ్యారు. ప్రయానం చేద్దాం అన్న అగ్రవర్ణాల బండ్లలో ఎక్కలేని పరిస్థితి, వీధి కుళాయి వద్ద నీరు త్రాగలేని పరిస్థితులను ఎన్నో చవిచూసారు. అప్పటి కాలంలో నిమ్నవర్గాలు చదవాలంటే ఎన్నో అంశాల మధ్య పాఠశాల గది బయటనే నిలుచోని ప్రాథమిక విద్యను అభ్యసించారు. తరువాత మెట్రిక్యులేషన్ పూర్తి చేసి తనకు ఇష్టమైన సంస్కృతం చదవాలంటే కులం అడ్డు రావడంతో పార్శియన్ భాసను చదివాడు ఇలాంటి ఎన్నో అసమానతను చూసిన భీమ్ రక్తం మరిగి పోయింది. నాయొక్క చదువే ఈ సమాజంలోని అసమానతలను రూపుమాపాలని నిర్ణయించుకుని 1912 లో బి.ఏ పట్టాను పొందారు. అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో యం.ఏ పూర్తి చేసి 1917 లో స్వదేశానకి తిరిగి వచ్చారు. అలాగే కోల్హాపూర్ సంస్థాన దీశులు సాహు మహారాజ్ సహకారంతో దురచారాలకు వ్యతిరేకంగా పత్రిక నడిపారు. నిర్మూలన నా జన్మహక్కు అంటూ దళిత మహా సభల ద్వారా జనాల్లో చైతన్యాన్ని నింపారు. ఈ హైందవ భూమిలో అసమానతలు ఇలాగే కొనసాగితే దళితుల కోసం ప్రత్యేక దేశం కావాలని ఉద్యమించారు. న్యాయవాదిగా తన బాధ్యతలను నిర్వహిస్తూ ప్రభుత్వం ఇచ్చే గొప్ప గొప్ప అవకాశాలను సైతం తృణప్రాయంగా వదిలివేశారు. అదే విధంగా స్వాతంత్ర్య ఉద్యమంలో రాజకీయంగా దగ్గరయి దళిత జాతులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని వారి కోసం కొన్ని ప్రత్యేక పార్టీలు స్థాపించి దళితులను ఏకం చేశారు. నిరంతర కృషితో సాగిన అంబేద్కర్ జీవితం ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసింది. ఇలాంటి గొప్ప రాజనీతిజ్ఞుడు డా.భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి సేవలను జైహింద్ జై భీమ్ స్మరించుకుంటున్నారు.





## రజతోత్సవ పండుగకు జిల్లా నుంచి కదం తొక్కాలి

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధిః** ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే గులాబీ పండుగకు గద్వాల గడ్డ నుంచి తెలంగాణ అభిమానులు, బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు భారీ సంఖ్యలో కదం తొక్కాలని డా౹౹ ఆంజనేయులు గౌడ్, బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగ సందర్భంగా యువజన విభాగం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడుతో కలిసి ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. అంతక ముందు, పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, చక్రధర రావు, ఆర్. కిషోర్, డి. శేఖర్ నాయుడు, రవి ప్రకాష్ గౌడ్, అంగడి బస్వరాజు, కురవ పల్లయ్య పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం /నిడమనూరు:** నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ ఆదివారం మండల పరిధి కోట మైసమ్మ ఆలయ సన్నిధిలో ముకుందాపురం గ్రామానికి చెందిన సోషల్ మీడియా ప్రతినిధి బొర్ర శోభన్ బాబు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, వివాహ వేడుకలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్యపాల్, మాజీ సర్పంచ్ కేశ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలికంటి సత్యం, రామ్ అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ హయాంలో పేదలకు సన్న బియ్యం

**ప్రజాపక్షం/దేవరకొండ :** బిజెపి గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని తూర్పుపల్లి గ్రామంలో ప్రజలతో మమేకమై ముత్యాలమ్మ దేవాలయంలో స్వచ్ఛ భారత్ చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా. అనంతరం రేషన్ దుకాణంను స్థానిక పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలఅమలు కోసం ఒత్తిడి చేసేందుకు బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కుంభం తిరుపతిగౌడ్, నాయకులు కిరణ్, శివ, బిక్షమయ్య, యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను ఆదివారం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.అనంతరం కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాబు, పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంద్రప్రదేశ్ స్పీకర్‌గా అందరి మన్ననలు పొందిన గొప్ప నాయకుడు శ్రీపాదరావు అన్నారు. మంథని నియోజకవర్గం తో పాటు రాష్ట్రాభివృద్ధికి కృషి చేసి ప్రజల హృదయాల్లో నిలిచిన చిరస్మరణీయ గొప్ప ప్రజా నాయకుడు శ్రీపాదరావు అన్నారు. వారి ఆశయాలను నేడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కొనసాగిస్తున్నారని వారి అడుగుజాడల్లో నాయకులు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాణీబాయి రామారావు, విలాస్ రావు,సీనియర్ నాయకడు గుడాల శ్రీనివాస్,వరప్రసాద్,షాహినుల్లా ఖాన్,శ్రీనివాస్ రెడ్డి,యువ జన కాంగ్రేస్ నాయకుడు కట్కం అశోక్,బ్లాక్ కాంగ్రేస్ కార్యదర్శి రామ్మోహన్ రావు,బ్లాక్ కాంగ్రేస్ మైనారిటీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి,మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య,సీనియర్ నాయకుడు బుర్రి శివరాజు,ఓబిసి అధ్యక్షుడు మొండయ్య,యువజన నాయకులు రవిచందర్,ఎస్సీ సెల్ మండల అధ్య క్షుడు రాజబాబు,కడార్ల నాగరాజు,సాంబయ్య, కోట సమ్మయ్య, తడకల జగదీష్, రాఘవేంద్ర, సంతోష్, సోషల మీడియా అధ్యక్షుడు సోహేల్ పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలోని మెట్‌పల్లిలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో దివంగత శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అజాతశతృవు, వివాదరహితుడుగా పేరొందిన స్వర్గీయ శ్రీపాదరావు మంథని నియోజకవర్గం అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ జోహార్లు అర్పించారు. అనంతరం శ్రీపాదరావు అమర్ రహే శ్రీపాద మరువదు నిను మంథని ప్రజా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, ముల్కల్ల రవీందర్ రెడ్డి, పోటు జగన్ రెడ్డి, కావేరి సమ్మయ్య, మొగిలి శంకరయ్య, గుండెపు లింగయ్య, యువజన నాయకులు మనోజ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, దేవేందర్, కిరణ్ తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత




(మొదటిపేజీ తరువాయి)

సూచించారు.ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థులుగా అడుగుపెట్టి డాక్టర్లుగా బయటకు వెళ్తున్న మీరు సమాజంలో మంచి పేరు తీసుకురావాలని మంచి డాక్టర్లుగా ఎదగాలని అన్నారు.సురభి యాజమాన్యం దుబ్బాక ప్రాంతంలో నర్సింగ్ కాలేజి కాని పీజి మెడికల్ కాలేజి కాని ఏర్పాటు చేయాలని కోరారు.మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీష్ రావు మాట్లాడుతూ తోమ్మిదేళ్ళ కాలంలో 29 మెడికల్ కళాశాలలు తీసుకోచ్చామని డబ్బు కంటే ప్రాణానికి ఎక్కువ విలువ ఇవ్వాలని జీవితంలో మిగిలిపోయేది పేరు ప్రఖ్యాతలేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలోజీ నారాయణ రావు హెల్త్ యునివర్శిటీ వైస్ ఛాన్సిలర్ పివి.నందకుమార్ రెడ్డి,సురభి కాలేజ్ డైరెక్టర్ చైర్మెన్ హరిందర్ రావు,డైరెక్టర్లు మనోహర్ రావు,మహేందర్ రావు,డిన్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో బీరమయ్య జాతర





### అధిక సంఖ్యలో పాల్గొన్న మూడు రాష్ట్రాల భక్తులు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం

**ప్రజాపక్షం/వాజేడు:** తెలంగాణ చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతమైన లొట్టపెట్ట గండిలో వెలిసినటువంటి బీరమయ్య జాతర అత్యంత కోలాహలంగా ఆదివారం గిరిజన సంప్రదాయ ప్రకారం జాతర నిర్వహించారు. లొట్టపిట్ట గండి ప్రాంతం భక్తులతో కిక్కిరిసింది. ఈ బీరమయ్య జాతరను తిలకించడానికి తెలంగాణ చతిస్గడ్, మధ్యప్రదేశ్ మూడు రాష్ట్రాల భక్తులు హాజరు కావడంతో లొట్టపిట్ట గండి జన సందోహంలో మునిగింది. శనివారం రాత్రి పూజారులు కృష్ణాపురం,కడేకల్, పెద్ద గంగారం, గ్రామాల నుంచి గిరిజన సంప్రదాయ ప్రకారం దేవర్లను గుట్టల పైకి తీసుకొచ్చారు. గోదావరి స్నానం అనంతరం బీరమాయ్యాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఆదివాసి నృత్యాలు, శివశక్తుల పూనకాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ఆదివారం వారాంతపు సెలవు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి కాలినడకన వెళ్లి గుట్టపై కొలువుదిరిన భీష్మ శంకరుడికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, తలనిలాలు మొక్కలు సమర్పించుకొని, దర్శించుకున్నారు. గోదావరి అవతల ప్రాంతమైన ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, దేవదూల ప్రాంతాల నుండి గోదావరిపై నాటు పడవల ద్వారా చేరుకున్నారు. అలాగే తుపాకుల గూడెం లక్ష్మి బ్యారేజ్ మీద నుండి కాలినడకన చేరుకొని భక్తులు బీరమయ్యను దర్శించుకున్నారు. జాతరకు హాజరైన భక్తులు బీరమయ్యకు మొక్కులు చెల్లించి అక్కడే భోజనాలు తయారు చేసుకుని పిల్లా పాపలతో సమేతంగా ప్రాంగణంలో గడిపి సాయంత్రం సమయానికి బయలుదేరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అలాగే పేరూరు వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

## అకాల వర్షంతో రైతులు ఆగం



**ప్రజాపక్షం/వాజేడు:** వాతావరణం మార్పులతో కారణంగా ఆదివారం ఒక్కసారిగా గురుములు, మెరుపులతో ఈదురు గాలులు, అకాల వర్షం పడడంతో రైతులను ఆందోళన గురిచేసింది. వాజేడు మండల కేంద్రంలో ఒకసారిగా రాళ్ల వర్షం పడడంతో రైతులు కల్లాలలో ఆరబోసిన పంటను తడవకుండా కాపాడుకునేందుకు అప్పటి కప్పుడు పరదాలు కప్పినప్పటికీ కళ్ళల్లో ఉన్న మిర్చి వర్షానికి తడిచి కొంత నష్టం రైతులకు మిగిల్చింది. అకాల వర్షం వల్ల రైతులు చేతికొచ్చిన పంట తడవడంతో రైతులలో కన్నీరు మిగిలిస్తుంది. ఈ వాతావరణ మార్పు వల్ల రైతుల ఆందోళనకు గురవుతున్నారు.

## సరస్వతీ ఘాట్ వద్ద పనుల పరిశీలన



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని సరస్వతీ ఘాట్ వద్ద కొనసాగుతున్న సరస్వతీ పుష్కర నిర్మాణ పనులను ఆదివారం తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ధార్మిక సలహాదారుడు గోవిందాహరి సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అంతకు ముందు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ప్రధాన రాజగోపురం వద్ద ఆలయ అర్చకులు మర్యాద పూర్వక స్వాగతం పలికారు అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ ఈఓ మహేష్ ఆయనకు స్వామి వారి శేష వస్త్రలతో సన్మానించగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఆయన వెంట ఆలయ ఈఓ మహేష్, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ ఉన్నారు.

## ఎరుకల కుటుంబానికి 5గుంటల భూమి కేటాయించాలి

### తెలంగాణ రాష్ట్ర ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేమసారం తిరుపతి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని ఎరుకల కులస్తులందరూ పందుల పెంపకం పైనే ఆధారపడి జీవిస్తున్నారని, పందుల పెంపకంపై ఆధారపడి బ్రతుకుతున్న ప్రతి ఎరుకల కుటుంబానికి 5 గుంటల భూమిని కేటాయించాలని ఎరుకల ప్రజా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కేమసారం తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎరుకల ప్రజా సమితి జిల్లా నాయకులు కెమసారం రాజు, రెవెల్లి సతీష్, కేతిరి రవిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేమసారం తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో దాదాపు 8 లక్షల కలిగిన ఎరుకల ప్రజలను ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే వాడుకొని ఎరుకల ప్రజల అభివృద్ధిని పూర్తిగా తుంగలో తొక్కుతోందన్నారు. ఎరుకల జనాభాలో 90 శాతం పందుల పెంపకం పైనే ఆధారపడి జీవనం కొనసాస్తున్నారని, పందుల పై ఆధారపడే ప్రతి ఎరుకల కుటుంబానికి 5 గుంటల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరుకల కులస్తుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్యాకెజ్ కేటాయించాలని, ఎరుకల యువతి, యువకుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసి బ్యాంకులతో సంబంధం లేకుండా 100 శాతం సబ్సిడీతో ఋణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎరుకల కులస్తుల అభివృద్ధికి ఐఏఎస్ అధికారిచే ప్రత్యేక కమిటీ వేసి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఏకలవ్య యూత్ హాస్టల్లను ఏర్పాటు చేయాలని, ఏదైతే రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల సమయంలో ఎరుకల కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హా మీ ఇవ్వడం జరిగిందో ఆ హామీని వెంటనే నిలపెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రతినిధుల సభలో ఏకలవ్యుని సాక్షిగా 20 డిమాండ్లను తీర్మానించారు. సింగరేణి కంపెనీలో అవుట్ సోర్సింగ్ విధానంలో దాదాపు జిల్లా వ్యాప్తంగా 200 మందిని సింగరేణిలో ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి, సంపత్, రాష్ట్ర కన్వీనర్ సోషల్ మీడియా మొగిలి, శేఖర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉండాడి వెంకటేష్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లొకిని బిక్షపతి, భూపాలపల్లి జిల్లా నాయకులు కేతిరి సారయ్య, కెమసారం రాజు, రెవెల్లి సతీష్, కేతిరి కోటి, మహిళ సమితి నాయకులు కేతిరి లక్ష్మి, దుగ్యాల రమాదేవి, భూపాలపల్లి మండల నాయకులు, తదిత

## రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

నామాల సత్యనారాయణ



**ప్రజాపక్షం/నర్సంపేట :** బిఆర్ఎస్ ఆధ్వర్యంలో 27న నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ మండల అధ్య క్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. ఆది వారం నర్సంపేట మండలలోని రాజపల్లి గ్రామంలో పార్టీ రజతోత్సవ సభను జయప్ర దం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతు తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో పార్టిని స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభ ను పార్టి ఏర్పాటు చేస్తుందని, ఈ సభకు అందరు కదిలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పొన్నం రమేష్, కార్యదర్శి గోపు వీరారెడ్డి, ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, కోశాధికారి గుండు సారయ్య, నూనె కుమారస్వామి, రఘుపతి, యూత్ అధ్యక్షులు సాదబోయిన ప్రసాద్, రాజు, రఫీ, కోటి, అనిల్, రమేష్, నరేష్, వీరాస్వామి, నర్సయ్య, శ్రీకాంత్ తదితర కార్యకర్తలుపాల్గొన్నారు.

## రైతు యాలం ఇకలేరు



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామ పంచాయతీ మొట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు రైతు ఏప్రిల్ 7 న అకాల వడగండ్ల వానతో వరిపంటలో వడ్లు రాలి పంట నష్టం రావటంతో మన స్థాపనకు లోనై ఆత్మహత్యకు పాల్పడి వారం రోజులుగా హన్మకొండలో మాక్స్ కేర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృత్యువుతో పోరాడి ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న మండలంలో రైతులు ప్రజలు ఆశ్చర్యనికి లోనయ్యారు యాలం నర్సింహారావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పంటకు నష్ట పరిహారం చెల్లించాలని, ప్రతిపక్ష నాయకులు పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## బ్రిటీష్ నియంతృత్వాన్ని మరిపిస్తున్న మోడీ పాలన

✻ ప్రజా ఉద్యమాలతోనే రాజ్యాంగ పరిరక్షణ

ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బ్రిటీష్ నియంతృత్వాన్ని మోడీ పరిపాలన మరపిస్తుందని.. జనరల్ డయ్యర్ తరహాలో నియంతృత్వాన్ని ప్రదర్శిస్తుందని.. ప్రజా ఉద్యమాలతోనే రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ అన్నారు. ఆదివారం ఎంసిపిఐయు వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకర్ భవన్‌లో జలియన్ వాలా బాగ్ అమరవీరులను స్మరించుకుంటూ స్మారక స్తూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షిండానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దారపు రమేశ్ మాట్లాడుతూ నేటి బిజెపి మోడీ పాలకులు అనుసరిస్తున్న ఫాసిస్టు పోకడలను వ్యతిరేకిస్తూ దేశ భక్తియుత కార్పొరేట్ వ్యతిరేక నియంతృత్వ వ్యతిరేక ప్రజాస్వామ్య పరిరక్షణ భారత రాజ్యాంగ రక్షణకై స్వేచ్ఛా, సమానత్వాన్ని కోరుకునే ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మత విశ్వాసాలు, ఆచారాలు, ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేసి ప్రజల అవసరాలను విస్మరించే మోడీ ప్రభుత్వానికి తగిన విధమైన ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని కోరారు. పాలకుల వినాశకర విధానాల పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర నాయకులు ఐతం నగేశ్, అప్పనపురి నర్సయ్య, రాయినేని ఐలయ్య, శ్రీనివాస్, నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన వివాహమహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, మండలంలోని చంద్రుగొండకు చెందిన మాజీ సర్పంచి, మాజీ ఎంపీటీసీ, లైన ఎర్ర సాంబయ్య నాగమణి దంపతులకు కుమారుదు సాయి కిరణ్ తో అప్పారావుపేట గ్రామానికి చెందిన వద్దే జయ వెంకటేశ్వర్ల కుమార్తె మౌనికల వివాహానికి హాజరైన శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి, శాసనసభ్యుడి వెంటా టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మా రెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇదునూరు సాయి కృష్ణ, చల్ల పాపి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఆవుల శ్రీనివాస్, ఉడుగుల అశోక్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యువ కథానాయకుడికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బురగాని అనిల్ యువ నాయకుడిగా చలనచిత్ర రంగంలో ప్రవేశించి తన ద్వితీయ చిత్రం ప్రేమకు జై విడుదలైనాద సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని సూర్య థియేటర్ కు తన యూనియన్ బృందంతో సందర్శించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల ప్రజలు యువ కథానాయకుడు అనిల్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువ కథానాయకుడు అనిల్ మాట్లాడుతూ, తను ఇప్పుడిప్పుడే చలనచిత్ర రంగంలో నిలదొక్కుకుంటున్నానని తెలుగు రాష్ట్రాల ప్రజల ఆదరాభిమానాలు సంపాదించుకుని చలనచిత్ర రంగంలో స్థిరపడాలని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. తన సినిమాలకు బలం ప్రజల ఆశీర్వాదాలేనని ప్రజల ఆశీర్వాదం ఉంటే ఏ స్థాయి కానీ అధిగవచ్చని ఆయన అన్నారు ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సర్దార్ సర్వా యి పాపన్న జిల్లా నాయకుడు కారింగుల సురేష్, ఖలీ ల్, యువ హీరో బూరగాని అనిల్ గౌడ్ ను తన చిన్ననాటి మిత్రులు, పట్టణవాసులు,పలు వర్గాల ప్రజలు, ప్రేమకు జై చిత్రంలో తన నటనను ప్రశంసిస్తూ సెల్ఫీలు దిగారు.

## జైబాపు, జైభీమ్, జైసంవిధాన్‌ను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని అన్ని గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ మండల కో ఆర్డినేటర్ బెల్దె వెంకన్న కోరారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని అన్ని వీధుల గుండా పాదయాత్ర నిర్వహించాల న్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి లేదా చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్, మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, నాయకులు జైపాల్‌రెడ్డి, సుధాకర్ బాబు, అశోక్, అనిల్, శ్రీనివాస్, స్వామి, కుమారస్వామి, యాకయ్య, రాజు పాల్గొన్నారు.

## ఆత్మీయ సదస్సుకు వెళ్లకుండా నిర్బంధించడం సరికాదు

ఒడిసిఎంఎస్ వరంగల్ ఉమ్మడి చైర్మన్ గుగులోత్ రామస్వామి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** లంబాడా జాతి ఐక్యతను ఓర్వలేని కాంగ్రెస్ పార్టీలంబాడా జాతి ఆత్మీయ సద స్సును అధికార బలంతో భగ్నం చేసేందుకు కాంగ్రెస్ గృహనిర్భందాలు చేపట్టడం సరికాదని ఓడిసి ఎంఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ డిమాండ్‌చేశారు. నర్సంపేట పట్టణంలో ఈనెల 13న సిటిజన్ క్లబ్ నందు మద్యాహ్నం 2 గంటలకు జరగు వరంగల్ జిల్లా లంబాడా గిరిజనుల ఆత్మీయ సదస్సు కు లంబాడాలు రాజకీయపార్టీలకు అతితంగా అధిక సంఖ్యలో తరలి వచ్చి కాంగ్రెస్ పార్టీ లంబాడాలకు చేస్తున్న మోసం పై ప్రశ్నించకుండా చేసే కుట్రలో భాగంగా మీటింగ్ కు అనుమతి లేదంటూ పోలీస్ బలంగంతో నిర్వహణ ఏర్పాటు చేస్తున్న నన్ను గృహనిర్బంధం చేయడం శోచనీయమన్నారు. అక్రమ గృహనిర్భందాలను ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లంబాడా ఆత్మీయ సదస్సు ను విజయవంతం చేయాలని ప్రెస్ మీట్ లో పాల్గొన్న లంబాడా సోదరులను టార్గెట్ గా పోలీసులు గృహ నిర్బందం చేయడం దుర్మార్గమైనచర్య అన్నారు. నర్సంపేట నియోజికవర్గంలో అత్యధిక జనాభా 40 వేలు పైగ గల లంబాడా జాతి ఐక్యత తో చైతన్యం పొందుతే మా సీటుకు మోసం వస్తుంది అనే కుట్రలో భాగమే నా అరెస్టు అన్నారు. ఈ సదస్సులో లంబాడా గిరిజనుల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి కోసం తీసుకోవలసిన ప్రయత్నాలపైన రాష్ట్ర స్థాయిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలో ఉన్న నాయకులను ఆహ్వానించిన ఈ సదస్సును అనేక కుట్రలతో భగ్నం చేయడం కాంగ్రెస్ పార్టీ కే చెల్లుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లో ఉన్న లంబాడా నాయకులు జాతి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్న కుట్రలను గమనించి రాబోవు రోజుల్లో లంబాడీ సోదరులు అందరూ కలిసి తగిన బుద్ధి చెబుతారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి బాలు నాయక్, మాజీ ఎంపిటిసి పూలు నాయక్, మాజీ సర్పంచులు బోడ సమ్మ్మ నాయక్, బాధవత్ హాట్యా నాయక్, బోడ మురళి నాయక్, జాటోత్ రమేష్ నాయక్, పాల్గొన్నారు..

## అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం /హనుమకొండ:** దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాల గురించి హనుమకొండ జిల్లా అగ్నిమాపక అధికారి కొండం జయపాల్ రెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ వారోత్సవాల మొదటి రోజైన ఏప్రిల్ 14వ తేదీన దేశంలోని అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, కోల్డ్ స్టోరేజీలు, పరిశ్రమలు, మొదలైన వాటిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు, ఆస్తి ప్రాణ నష్టం సంభవిం చకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యాజమాన్యాలకు, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కార్యక్ర మాలను నిర్వహిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు హనుమకొండలోని అగ్నిమాపక కేంద్రం 8712699304, 8712699305, పరకాల అగ్నిమాపక కేంద్రం 8712699306, 871269 9307 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. అగ్ని ప్రమాద సమాచారం త్వరగా తెలియజేస్తే ప్రమాద నష్టం ఎక్కువగా జరగకుండా చూడవచ్చునని ప్రజలకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు ఎల్. దయాకర్, వి. భద్రయ్య, హనుమకొండ పరకాల అగ్నిమాపక కేంద్రాల ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.